:: **"సుందరకాండ పఠనం" – ౯వ అఖండ పారాయణం – కార్యక్రమం ప్రారంభంలో :: (27.01.2021)**

## శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య సంకీర్తన

**01.** పల్లవి : ఏమని చెప్పఁగవచ్చు నిదివో నీ ప్రతాపము ।
రామ రామభద్ర సీతారమణ సర్వేశ ॥ ॥ ఏమని ॥

**02.** చరణం : వెరపున హరువిల్లు విరుఁగఁ దీసిన నాఁడే ।
అరయ విరిగె వీపు లసురులకు ।
వరుస వనవాసపు వ్రతము వట్టినపుడె ।
పరుల మతుల భీతి వట్టె రఘురామ ॥ ॥ ఏమని ॥

**03.** చరణం : వచ్చి నీవు దండకావనము చొచ్చిన నాఁడే ।
చొచ్చిరి పాతాళ మసురలెల్లాను ।
ముచ్చటాడి చుప్పనాతిముక్కు గోసిన నాఁడే ।
కొచ్చి దైత్యు లాసదెగఁ గోసిరి శ్రీరామ ॥ ॥ ఏమని ॥

**04.** చరణం : అడరి మారీచుపై నమ్ము విడిచిన నాఁడే ।
విడిచిరి దానవులు వేడుకలెల్లాను ।
బడి విభీషణునిఁ జేపట్టితే రక్కసులెల్లా ।
చిడిసి మల్లెవట్టిరి శ్రీ వేంకటరామ ॥ ॥ ఏమని ॥

\- - -

**01.** పల్లవి : శ్రీ హనుమాన్ జయ హనుమాన్ !
జయ జయ కపివర బహుబలవాన్ !! !! శ్రీ హనుమాన్ !!

**02.** చరణం : అమిత పరాక్రమ మారుతినామా !
అజిత మహాకృతి అతి సుఖధామా !! !! శ్రీ హనుమాన్ !!

**03.** చరణం : లక్ష్మణ జీవన కారణ వీరా !
లంఘిత సాగర శుచిమతి ధీరా !! !! శ్రీ హనుమాన్ !!

**04.** చరణం : సుగ్రీవాంగద వందిత పాదా !
శ్రీరామప్రభు లింగిత దేహా !! !! శ్రీ హనుమాన్ !!

**05.** చరణం : సీతాశోక వినాశన చతురా !
సుందుర శుభకర జయంకరా !! !! శ్రీ హనుమాన్ !!

**06.** చరణం : భూతప్రేత పిశాచ భయంకరా !
భూగృహ ధన పశుభయంకరా !! !! శ్రీ హనుమాన్ !!

**07.** చరణం : గరుడ క్రోడ నృహింహ హయాస్యా !
హరిముఖ బహుముఖ పంచముఖా !! !! శ్రీ హనుమాన్ !!

**08.** చరణం : శమయ చిరంతన దమయ పురాతన !
సచ్చిదానందాకృతి భానా !! !! శ్రీ హనుమాన్ !!

- - -